# 13-3-2016 తేదిన విజయవాడలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశం మినిట్స్

తేది: 13-3-2016
విజయవాడ

ఎ.పి. పంచాయితీరాజ్ డిప్లొమా ఇంజనీర్ల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశము 13.3.2016న ఎ.పి. ఎన్జీవో హోం విజయవాడలో జరిగింది. 48 మంది హాజరయ్యారు. సమావేశానికి విచ్చేసిన వారందరికీ ప్రధాన కార్యదర్శి ఆహ్వానం పలికారు. రాష్ట్ర ఆఫీసు బేరర్లను వేదిక పైకి ఆహ్వానించారు. రాష్ట్ర అధ్యక్షుడు ఎస్. రియాజ్ అహమ్మద్‌ను సమావేశానికి అధ్యక్షత వహించాల్సిందిగా కోరారు.

అధ్యక్షోపన్యాసంలో సిసి రోడ్ల నిర్మాణంలో ఎ.ఇ.లు ఎదుర్కొంటున్న సమస్యలను, ఒత్తిళ్లను ప్రస్తావిస్తూ అందరికీ అండగా వుంటామని తెలిపారు. కడప జిల్లాలో కలెక్టర్ వేధింపులను ఇఎన్‌సితో ప్రస్తావించినట్లు తెలిపారు. డిజైన్ మిక్స్‌కు బదులుగా సిసి (1:2:4) మిక్స్‌ను ప్రభుత్వంతో చర్చించి సాధించిన విషయాన్ని పేర్కొన్నారు. పెండింగ్ సమస్యల పరిష్కారానికై ప్రభుత్వానికి, ఇఎన్‌సికి వినతులు ఇచ్చామన్నారు. ప్రతి సభ్యుడు నెలకు రూ. 200 విధిగా సభ్యత్వం చెల్లించేందుకై జిల్లా బాధ్యులు కృషి చేయాలన్నారు. ప్రధాన కార్యదర్శి జి. హనుమంతరావు మాట్లాడుతూ పెండింగు సమస్యల పరిష్కారానికై జిల్లా బాధ్యులు అంతా సహకరించాలని కోరారు. సంఘం కోరిన సమాచారాన్ని అందించాలన్నారు. ఆర్థికంగా సంఘాన్ని బలోపేతం చేయాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. 13 డిసెంబర్ 2015న విజయవాడలో జరిగిన జనరల్‌బాడీ అనంతరం చేసిన కృషిని వివరించారు.

ఫైనాన్స్ సెక్రటరీ ఎ. రాంబాబు సంఘం జమాఖర్చుల వివరాలు తెలిపారు. ప్రతి ఒక్క సభ్యుడు విధిగా నెలకు రూ. 200 సభ్యత్వం చెల్లించాలని కోరారు.

ఎ.పి. ఎన్జీవో సంఘం పశ్చిమ కృష్ణా అధ్యక్షుడు ఎ. విద్యాసాగర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ దేశంలోని అన్ని రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల కన్నా ఎ.పి. ఉద్యోగుల పరిస్థితి మెరుగ్గా ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం నిధుల కొరతనూ, లోటు బడ్జెట్‌ను ఎదుర్కొంటున్నా ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలు మాత్రం సాధించుకోవడం జరిగిందన్నారు. కలెక్టర్లు సమీక్షల పేరుతో ఉద్యోగులపై ఒత్తిడి చేయడాన్ని జెఎసి ద్వారా ముఖ్యమంత్రికి నివేదించినట్లుగా తెలిపారు. డిప్లొమా ఇంజనీర్లకు ప్రమోషన్ల విషయంలో తీవ్రమైన అన్యాయం జరిగిందని, దీనిని ముఖ్యమంత్రితో మాట్లాడి సరిదిద్దడానికి అన్ని విధాల సహకరిస్తామని తెలిపారు. రాష్ట్రంలో ఉద్యోగుల మధ్య ఐక్యత, పోరాడే చైతన్యం వుండడం వల్లనే ప్రభుత్వం దిగివచ్చి సమస్యలు సత్వరమే పరిష్కరిస్తున్నదని వివరించారు. ఎ. విద్యాసాగర్ సేవలకు కృతజ్ఞతగా సమావేశంలో ఆయనను సన్మానించారు.

తదుపరి సంఘం అడ్వైజర్ పి. సుభాష్‌బాబు ప్రసంగిస్తూ సంఘానికి అండదండగా వుండి సమస్యల పరిష్కారానికై తన వంతు కృషి చేస్తానన్నారు. అసోసియేషన్ 38వ వార్షికోత్సవము విజయవంతముగా నిర్వహించడంలో సహకరించినందుకు అడ్వైజరును సన్మానించడమైనది. సంఘ సభ్యత్వం చేర్పించడంలో విశేష కృషి చేసిన కర్నూలు జిల్లా యూనిట్‌కు ప్రశంసాపూర్వకంగా మెమొంటోను ఎ. విద్యాసాగర్ ప్రదానం చేశారు.

ఇంకా సమావేశంలో అసోసియేట్ ప్రెసిడెంట్ బి. కృష్ణమూర్తి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.ఎల్. సోమయాజులు, వైస్ ప్రెసిడెంట్స్ బి. శ్రీనివాసమూర్తి, జి. కేశవులు, బి. ప్రసాదరావు, జాయింట్ సెక్రటరీ జి. శ్రీనివాసరావు, ఎస్. షంషుద్దీన్, శ్రీకాకుళం జిల్లా కార్యదర్శి

కె.సిహెచ్. మహంతి, తూర్పు గోదావరి జిల్లా కార్యదర్శి పి. వెంకటేశ్వర్లు, పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు కె.ఎ. సుబ్బారావు, కృష్ణాజిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ సూరిబాబు, గుంటూరు జిల్లా అధ్యక్షులు పి. గోపాలకృష్ణ, ప్రకాశం జిల్లా అధ్యక్షుడు పి. సుబ్రహ్మణ్యం, నెల్లూరు జిల్లా ప్రత్యేక ఆహ్వానితులు మస్తాన్, కడప జిల్లా కార్యదర్శి ఎస్. ఈశ్వరయ్య, అనంతపురం జిల్లా కార్యదర్శి ఇ. లక్ష్మీనారాయణ, కర్నూలు జిల్లా అధ్యక్షులు కె. మోహన్, హెచ్ఓడి, హైదరాబాద్ అధ్యక్షులు ఎన్.వి. ఆంజనేయులు తదితరులు ప్రసంగించారు.

ఈ క్రింది అంశాల పై సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.

1) ఎ.ఇ.లపై జిల్లా కలెక్టర్లు చేస్తున్న ఒత్తిడి, వేధింపులను అరికట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలి.

2) డి.ఇ.ఇ. ప్రమోషన్లలో కేడర్ స్ట్రెంగ్త్ అమలు కోసం అన్ని ప్రయత్నాలు చేయాలి.

3) ఇ.ఇ. ప్రమోషన్లలో డిప్లొమా డి.ఇ.ఇ.లకు గతంలో వున్న ప్రొవిజన్ పునరుద్ధరించడానికి కృషి చెయ్యాలి.

4) అడ్హక్ ప్రమోషన్లు పొందిన ఎ.ఇ.లకు పే ప్రొటెక్షన్ కొరకు ప్రభుత్వానికి నివేదించాలి.

5) ఎ.ఇ.లందరికి సర్వీసు రెగ్యులరైజేషన్, సీనియారిటీలు తక్షణం చేయించాలి.

6) పశ్చిమ గోదావరి, ప్రకాశం జిల్లాల్లో సూపర్ న్యూమరరీ పోస్టులు మూలంగా ఐదుగురు ఎఇలు, ముగ్గురు డిఇఇలకు 8 నెలలుగా జీతాలు రాని విషయాన్ని ఇఎన్సితో మాట్లాడి పరిష్కరించాలి.

7) టైం స్కేలు ఉద్యోగులకు 2015 పిఆర్సి అమలుకోసం జెఎసి ద్వారా కృషి చేయాలి.

8) పనులు పూర్తయి ఎంతో కాలం గడిచిన తర్వాత సోషల్ ఆడిట్ చేయడాన్ని నివారించడానికి విజ్ఞప్తి చేయాలి.

9) పిఎమ్జిఎస్వై, నాబార్డు పనులకు డిపిఆర్ తయారుచేయడానికి ఎ.ఇ.లకు కి.మీ. రోడ్డుకు కనీసం రూ. 15,000 చొప్పున ఖర్చును చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరాలి.

10) ఎఇల నియామకాలలో ఇన్ సర్వీస్ వారికి డైరెక్ట్ రిక్రూట్మెంట్కు మధ్య 70:30 నిష్పత్తిని పాటించాలని, గతంలో చేసుకున్న ఒప్పందం అమలుచేయాలని జి.ఓ. 1240 ప్రకారం సర్వీస్ రూల్స్ సవరించాలని ప్రభుత్వాన్ని కోరాలి.

11) ఎం.పి. లాడ్స్, జడ్పి, ఎంపిపి, ఎమ్మెల్యే, ఎస్డిఆర్ నిధులతో నిర్మించే సిసి రోడ్ల 3 మీ. లోపు వెడల్పు ఉంటే సిసి (1:2:4) నామినల్ మిక్స్ అనుమతించాలి.

12) ప్రతి సభ్యుడు, ప్రతి నెలా విధిగా రూ. 200 సభ్యత్వం చెల్లించేలా జిల్లా బాధ్యులు తీవ్రంగా కృషి చేయాలని మే 2016 నాటికి 100% పూర్తి చేయాలని సమావేశం తీర్మానించింది.

13) సంఘం జాయింట్ సెక్రటరీగా ఎస్. షంషుద్దీన్, తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడుగా డి. వీరభద్రరావు, ఫైనాన్స్ సెక్రటరీగా పి. లక్ష్మీపతి రాజుల నియామకాలను సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించింది.

సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎస్.ఎల్. సోమయాజులు వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

**ప్రధాన కార్యదర్శి** **అధ్యక్షుడు**

రాష్ట్ర కార్యవర్గ సభ్యులందరికీ పంపడమైనది.
వెబ్సైట్: apprdea.hyd@gmail.com లో ఉంచడమైనది.